www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -134 గురువారం 25 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## సింగరేణిని ప్రైవేటీకరించం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ

**ఒడిశాలో తాము రాగానే మైనింగ్ కోసం అనుమతిచ్చామని వెల్లడి**

**బడ్జెట్ ప్రసంగంలో అన్ని రాష్ట్రాల పేర్లు చెప్పలేమన్న నిర్మలా సీతారామన్**



న్యూఢిల్లీ ప్రజావినికిడి:
సింగరేణిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరించేది లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ వంశీకృష్ణ సింగరేణిని కాపాడాలని, ప్రైవేటీకరించవద్దని లోక్ సభలో కోరారు. ఈ అంశంపై కిషన్ రెడ్డి స్పందిస్తూ... సింగరేణి రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో ఉందన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించేది లేదని... తమ లక్ష్యంలో కూడా అది లేదన్నారు.సింగరేణికి పదేళ్ల నుంచి ఎలాంటి మైనింగ్ ఇవ్వలేదని, కానీ ఒడిశాలో తమ బీజేపీ ప్రభుత్వం రాగానే మైనింగ్ కోసం అనుమతులు మంజూరు చేశామని గుర్తు చేశారు. సింగరేణిపై నరేంద్రమోదీ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందన్నారు.

### అన్ని రాష్ట్రాల పేర్లు చెప్పలేం కదా : నిర్మలా సీతారామన్

కేంద్ర బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలపై వివక్ష చూపించారంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ ప్రసంగంలో అన్ని రాష్ట్రాల పేర్లు చెప్పలేం కదా అన్నారు.

## రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఢిల్లీలో

# దీక్షకు సిద్ధం

**కేసీఆర్‌నూ రమ్మనండి, ఇద్దరం చచ్చుడో నిధులు తెచ్చుడో చూద్దాం: రేవంత్ రెడ్డి**



- రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఢిల్లీలో దీక్ష చేయాలని కేటీఆర్ సూచన
- తాము ఎవరి శవాలపై రాజకీయాలు చేయలేదన్న ముఖ్యమంత్రి
- కేసీఆర్ ఎందుకు... రేవంత్ రెడ్డి దీక్ష చేస్తే మేం రక్షణగా ఉంటామన్న హరీశ్ రావు

2లో.



## ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే

# తెలంగాణ ఏడారే !

### :బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్లు ఇచ్చారని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పదేపదే చెప్పడం సరికాదని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకవేళ ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే కనుక తెలంగాణ ఏడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి సభలో తమను మాట్లాడనివ్వడం లేదని ఆరోపించారు.
ఏపీకి ఇచ్చారని పదేపదే చెబుతున్నారని... కనీసం కేంద్రానికి మీరు డీపీఆర్‌లు ఇచ్చారా? అని నిలదీశారు. మూసీని ఏటీఎంలా



మార్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. ముఖ్యమంత్రి తన నియోజకవర్గం కొడంగల్‌కు రూ.4 వేల కోట్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

## మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించే విషయంలో

# కేంద్రంపై ఒత్తిడి తెస్తాం

**: రాహుల్ గాంధీ**

**-రాహుల్ గాంధీతో సమావేశమైన 12 మంది సభ్యుల రైతు ప్రతినిధుల బృందం**

**-కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించేలా ప్రైవేటు బిల్లు పెట్టాలని కోరిన రైతులు**

**- ఆగస్ట్ 15న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పిన రైతు నేతలు**

న్యూఢిల్లీ ప్రజావినికిడి:
కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించే విషయంలో ఇండియా కూటమి తరఫున కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని కాంగ్రెస్



పార్టీ అగ్రనాయకుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ రోజు ఆయనను 12 మంది సభ్యుల రైతు ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో రైతు సంఘాల నేతలతో ఆయన సమావేశమయ్యారు. మిగతాది 2లో...

## గృహా జ్యోతి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం


### ఉప ముఖ్యమంత్రి భట్టి



2లో.

# నేడే తెలంగాణ బడ్జెట్

### తొలిసారి సభకు గులాబీ బాస్



ప్రజావినికిడి,(హైదరాబాద్):
బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ప్రతిపక్షనేత కేసీఆర్‌నేడే అసెంబ్లీకి రానున్నారు. రేపు ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. దీంతో కేసీఆర్ సభకు హాజరై ఇందుకు సంబంధించిన చర్చలో ఆయన పాల్గొననున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ సభకు ఒక్కసారి కూడా హాజరుకాలేదు. రేపు ప్రతిపక్షనాయకుడి హోదాలో కేసీఆర్ తొలిసారిగా సభకు హాజరుకానున్నారు. దీంతో కేసీఆర్ ఏం మాట్లాడుతారు? రేవంత్ సర్కార్ పై ఎలాంటి విమర్శలు చేస్తారు? అన్న అంశంపై తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేసీఆర్ అసెంబ్లీకి హాజరు అవుతారా? కారా? అన్న అంశంపై చర్చ జరుగుతోంది. ఓ దశలో కేసీఆర్ పార్లమెంట్ కు పోటీ చేస్తారన్న ప్రచారం కూడా సాగింది. ఎంపీగా విజయం సాధించిన తర్వాత ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారన్న చర్చ సాగింది. అయితే ఆయన ఎంపీగా పోటీ చేయకపోవడంతో ఆ ప్రచారానికి బ్రేక్ పడింది. కాంగ్రెస్ నాయకులు సైతం కేసీఆర్ కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని అనేక సార్లు సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ హాజరుకాకపోవడంపై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ రేపు హాజరవుతుండడంతో అసెంబ్లీలో రేవంత్, కేసీఆర్ మధ్య మాటల తూటాలు పేలే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ అంశం, విద్యుత కొనుగోళ్ల అంశాలపై సైతం కేసీఆర్ అసెంబ్లీ నుంచి క్లారిటీ ఇస్తారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఏది ఏమైనా కేసీఆర్ హాజరైతే రేపటి నుంచి శాసనసభ మరింత రసవత్తరంగా సాగే అవకాశం ఉందన్న చర్చ మాత్రం జోరుగా సాగుతోంది.



## ఎపి, తెలంగాణకు రైల్వే కేటాయింపులు

### రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ..

న్యూఢిల్లీ ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఈసారి బడ్జెట్ లో ఎపి,తెలంగాణ రైల్వే లకు భారీగా నిధుల కేటాయించామని వెల్లడించారు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ .. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించామ తెలిపారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పదింతలు పెంచామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వంద శాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగిందన్నారు. మిగతాది 2లో...

# ఎపి, తెలంగాణకు రైల్వే కేటాయింపులు

(మొదటి పేజి తరువాయి)
ఈసారి బడ్జెట్ లో ఎపి,తెలంగాణ రైల్వే లకు భారీగా నిధుల కేటాయించామని వెల్లడించారు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ .. ఈ రోజు ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించామ తెలిపారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పదింతలు పెంచామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వంద శాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగిందన్నారు. రాష్ట్రంలో రూ.73,743 కోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అమృత్ పథకం కింద 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు."అమరావతి రైల్వే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. అమరావతిని అనుసంధానిస్తూ 56 కి.మీ మేర రూ.2,047 కోట్లతో ప్రాజెక్టు రూపొందించాం. రైల్వే పనులపై డీపీఆర్‌ను నీతి ఆయోగ్ ఆమోదించింది. మరిన్ని అనుమతుల కోసం కొంత సమయం పట్టే అవకాశముంది. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నాం. భూమి కేటాయించాలని అధికారులను ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు" అని కేంద్ర మంత్రి తెలిపారు.'తెలంగాణలో రైల్వే లైన్లు వంద శాతం విద్యుద్దీకరణ జరిగాయి. రాష్ట్రంలో రూ.32,946 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. అమృత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లు పూర్తిగా అభివృద్ధి జరిగాయి" అని కేంద్ర మంత్రి వివరించారు.తెలంగాణకు రైల్వే బడ్జెట్ రూ. 5,336 కోట్లు కేటాయించినట్లు చెప్పారు . ఇక తెలంగాణ పూర్తిగా 100% ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు ఉన్న రాష్ట్రం అని వెల్లడించారు. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 437 అండర్ పాస్ ప్రాజెక్ట్స్ పూర్తయ్యాయని అన్నారు. అలాగే చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని, త్వరలోనే దానిని ప్రారంభిస్తామని అశ్విని చెప్పారు.

# రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఢిల్లీలో దీక్షకు సిద్ధం

ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఢిల్లీలో దీక్షకు కూర్చునేందుకు నేను సిద్ధం... కేసీఆర్‌నూ రమ్మనండి... అప్పుడు నిధులు తెచ్చుడో... మేమిద్దరం చచ్చుడో చూద్దామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది.
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఢిల్లీలో పోరాడుదామని పిలుపునిచ్చారు. అందరం వెళ్లి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేద్దామని సూచించారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్రమంత్రులు కూడా నిధులు తెస్తారో... రాజీనామా చేస్తారో తేల్చుకోవాలన్నారు.
కేటీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చామని తాము ఎప్పుడూ చెప్పలేదన్నారు. రూ.100 పెట్టి కిరోసిన్ కొని.. 10 పైసలు పెట్టి అగ్గిపెట్టె కొనలేకపోయిన వారు ఉన్నారని విమర్శించారు. తాము ఎవరి శవాలపైనా రాజకీయాలు చేయలేదన్నారు.
దీక్ష గురించి కేటీఆర్ ప్రతిపాదించారని, దీక్షకు నేను సిద్ధం... కేసీఆర్‌ను రమ్మనండి అన్నారు. సభా పక్ష నాయకుడిగా నేను, ప్రతిపక్ష నేతగా కేసీఆర్... ఇద్దరం జంతర్ మంతర్ వద్ద దీక్షకు కూర్చుంటామన్నారు. అప్పుడు నిధులు తెచ్చుడో... మేమిద్దరం చచ్చుడో తేలిపోతుందన్నారు. తాను దీక్షలో కూర్చోవడానికి సిద్ధమన్నారు.

## కేసీఆర్ ఎందుకు... మేం రేవంత్ రెడ్డికి రక్షణగా ఉంటాం: హరీశ్ రావు

బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై తాము అఖిలపక్షానికి, ధర్నాకు, దేనికైనా సిద్ధమని హరీశ్ రావు అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రం కోసం తాము సిద్ధమన్నారు. కానీ రుణమాఫీ గురించి తనను, నిరుద్యోగుల గురించి కేటీఆర్‌ను, ఇప్పుడు కేసీఆర్‌ను దీక్ష చేయమని రేవంత్ రెడ్డి సూచిస్తున్నారని, అన్నీ మేమే చేస్తే ఇక మీరేం చేస్తారని మాజీ మంత్రి ప్రశ్నించారు.
తమది ఉద్యమస్ఫూర్తి అని, కానీ రాజీనామా చేయకుండా పారిపోయింది మీరే అని విమర్శించారు. తెలంగాణవాదుల పైకి తుపాకీ గురిపెట్టి రైఫిల్ రెడ్డిగా పేరు పొందారని ఎద్దేవా చేశారు. పదవులను తృణపాయంగా వదిలేశామన్నారు. తెలంగాణ కోసం బీఆర్ఎస్ త్యాగాలు చేసిందన్నారు. కేసీఆర్ చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చాడన్నారు.
నాడు సోనియాను దెయ్యం, రాహుల్ గాంధీని పప్పు అన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు వారిని పొగుడుతున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఏకగ్రీవ తీర్మానానికి తాము ఆమోదం తెలుపుతామన్నారు. అయితే దీక్షకు కేసీఆర్ ఎందుకు? నువ్వు దీక్ష చెయ్... మేం నీ చుట్టూ ఉంటామని హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి దీక్ష చేస్తామంటే తాము రక్షణగా ఉంటామన్నారు. రేవంత్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేస్తే ఎమ్మెల్యేలం అందరం ఆయన వెంట ఉంటామని కేటీఆర్ అన్నారు.

# మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెస్తాం

(మొదటి పేజి తరువాయి)



తమ చిరకాల డిమాండ్ అయిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించేలా ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టాలని రాహుల్ గాంధీని కోరారు. మద్దతు ధర కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామని వారికి కాంగ్రెస్ అగ్రనేత హామీ ఇచ్చారు.
తమ డిమాండ్ల సాధన కోసం ఆగస్ట్ 15న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్టు రైతు నేతలు ప్రకటించారు. ఆ రోజు కొత్త క్రిమినల్ చట్టాల ప్రతులను దగ్ధం చేయనున్నట్టు తెలిపారు. ఆగస్ట్ 31న 'ఢిల్లీ ఛలో' మార్చ్ 200 రోజులు పూర్తి చేసుకుంటుందన్నారు. ఆ రోజున పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరి, శంభు, తదితర ప్రాంతాలకు ప్రజలు చేరుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మర్చా నేతలు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ జిల్లాలో మెగా ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు.

# గృహా జ్యోతి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజావినికిడి,(హైదరాబాద్):
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న గృహా జ్యోతి స్కీమ్ కు అర్హత ఉండి కూడా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇవాళ మండలిలో ఆయన మాట్లాడుతూ.. గృహా జ్యోతి స్కీమ్‌కు అర్హత కలిగిన వారు గతంలో దరఖాస్తు చేసుకోకపోతే గ్రామీణ ప్రాంతాల్లోని వారు సమీప మండల కార్యాలయాల్లో, పట్టణాల్లో ఉన్నవారు డివిజన్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇది నిరంతరంగా జరిగే కార్యక్రమమని అప్లై చేసుకోని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ ఏ కుటుంబం వాడుకున్నా వారికి జీరో బిల్లులు ఇవ్వడంలో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. గృహా జ్యోతి స్కీమ్ లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయలేదని, గ్రామ సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. అలా వచ్చిన దరఖాస్తులను వడబోసి అర్హత కలిగిన వారందరికీ జీరో విద్యుత్ బిల్లులు అందిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. .
కాగా, గృహజ్యోతి పథకం ద్వారా ఇప్పటి వరకు 46 లక్షల 19 వేల 236 కుటుంబాలను అర్హులుగా గుర్తించామని భట్టి వెల్లడించారు.. గృహహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు వినియోగించేవారికి జీరో కరెంట్ బిల్లులు ఇవ్వడం జరిగిందన్నారు..


**డిస్కమ్ ల ద్వారా ఇప్పటి వరకూ జారీ చేసిన గృహజ్యోతి జీరో బిల్లుల వివరాలు.**

- మార్చి 24 నాటికి 33 లక్షల 86 వేల 507.
- ఏప్రిల్ 4 నాటికి 32 లక్షల 52 వేల 794.
- మే 24 నాటికి 31 లక్షల 49 వేల 563.
- జూన్ 24 నాటికి 39 లక్షల 30 వేల 805.
- జులై 24 నాటికి 42 లక్షల 13 వేల 761.
- మొత్తంగా ఈ అయిదు నెలల కాలంలో ఒక కోటీ 79 లక్షల 33 వేల 430కి ఇప్పటికీ జీరో బిల్లులు ఇవ్వడ జరిగిందన్నారు డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి భట్టి . 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రకారం గృహజ్యోతి అమలుకోసం రూ.2,418 కోట్లను కేటాయించామని తెలిపారు..

గృహజ్యోతి జీరో బిల్లులకు సంబంధించి డిస్కమ్ నెలనెలా ఆ మొత్తాన్ని క్రమం తప్పకుండా ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు.. మార్చి 24కు రూ.98.8 కోట్లు, ఏప్రిల్ 24కు 116.16 కోట్లు, మే 24కు రూ.118.16 కోట్లు., జూన్ 24కు రూ.154.65 కోట్లు. జులై 24కు రూ. 153.17కోట్లు. మొత్తంగా రూ.640.94 కోట్లు డిస్కమ్ కు ఇచ్చామన్నారు..

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైక్..

## ఇద్దరు యువకులు మృతి..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్ చందా నగర్ లో బుధవారం ఉదయం ఆర్టీసీ బస్సును ఓ బైకు రాంగ్ రూట్ లో వచ్చి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు మృతి చెందారు.మృతులను చందా నగర్‌కు చెందిన మనోజ్,రాజులుగా గుర్తించారు.


# మేకలు కాస్తున్న విద్యా సరస్వతికి ప్రభుత్వం చేయూత

హైదరాబాద్ జులై 24ప్రజావినికిడి:
తెలంగాణ విద్యార్థులు పరీక్షలు ఏదైనా ర్యాంకుల్లో ముందు వరుసలో ఉంటున్నారు. నీట్, ఐఐటీ, జేఈఈతోపాటు జాతీయస్థాయి పోటీ పరీక్షల్లోనూ సత్తా చాటుతున్నారు. జాతీయస్థాయిలో ప్రముఖ విద్యా సంస్థల్లో సీట్లు సాధిస్తున్నారు. చదువులను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఇందుకు గూగుల్, విప్రో లాంటి మల్టీనేషనల్ కంపెనీల సీఈవోలే ఉదాహరణ. అయితే కొంతమంది చదువుల తల్లి కటాక్షం ఉన్నా.. లక్ష్మీ కటాక్షం లేకుండా ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. ఎలాంటి కోచింగ్, ఆర్థిక సపోర్టు లేకుండా వాటిని అధిగమించి ఉత్తమ ర్యాకుంగు సాధించడంతోపాటు ఉన్నత విద్యాసంస్థల్లో సీటు సాధిస్తున్నారు. అయితే ఆ కోర్సులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పరిధిలోకి రాకపోవడం, ఇతర రాష్ట్రాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో లేకపోవడం వంటి కారణాలతో ఉన్నత విద్యకు అవసరమయ్యే ఫీజులు కట్టలేకపోతున్నారు. దీంతో చదువులకు దూరమవుతున్నారు. బాగా చదువకోవాలని ఆశపడుతున్నా పరిస్థితులు మాత్రం అనుకూలించక వారి ప్రతిభ అడవి కాచిన వెన్నెలలాగే మారుతోంది. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఓ యువతి



ఐఐటీలో సీటు వచ్చినా చదువుకోలేని పరిస్థితి ఉంది. పైచదువులు చదువుకోవాలని ఆసక్తి ఉన్నా, ప్రతిభ ఉన్నా చదువుకోలేని పరిస్థితి వచ్చింది. వీర్నపల్లి మండలం గోనే నాయక్ తండాకు విద్యార్థిని కూడా ఇదే పరిస్థితి నెలకొంది. తండాకు చెందిన బదావత్ రాములు-సరోజ దంపతులకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరు అమ్మాయిలు డిగ్రీ వరకు చదువుకుని తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సాయపడుతున్నారు. మూడో కూతురు మధులత జేఈఈ మెయిన్‌లో ప్రతిభ కనబర్చింది. ఎస్టీ కేటగిరీలో%% 824వ ర్యాంక్ సాధించింది. ఆమెకు పాట్నా ఐఐటీలో సీటు లభించింది. అయితే రూ.3 లక్షల ఫీజు చెల్లించలేని స్థితిలో ఇంట్లో పెంచుతున్న మేకలను కాస్తోంది.
మధులత పాట్నా ఐఐటీలో సీటు పొందాలంటే జూలై 27వ తేదీలోగా ఫీజు చెల్లించాలి. లేదంటే సీటు రద్దవుతుంది. వ్యవసాయం చేసుకుంటూ ముగ్గురు బిడ్డలను చదివించాడు మధులత తండ్రి రాములు. మధులతను ఐఐటీ చదివించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతలు సాయం చేస్తేనే చదవిస్తానంటున్నాడు. దాతలు సాయం చేస్తే గిరిజనబిడ్డకు ఉన్నత విద్య అభ్యసించే అవకాశం దక్కుతుందని తల్లిదండ్రులు ఆశతో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. జిల్లా కేంద్రానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలోనే రాముల కుటుంబం ఉంటోంది.మధులత పరిస్థితిపై మీడియాలో కథనాలు వచ్చాయి. దీనికి స్పందించిన సీఎంవో వెంటనే విద్యార్థిని వివరాలు ఆరా తీసింది. తర్వాత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి మధులతకు తక్షణ సాయంగా రూ.1.50 లక్షలు అందించాలని ఆదేశించారు. పేదరికంతో ఉన్నత చదువులకు దూరమయ్యే విద్యార్థులకు ఈ సాయం కొనసాగించాలని స్పష్టం చేశారు. సీఎం సహాయంతో మధులత ఐఐటీ చదివే అవేందుకు మార్గం సుగమమైంది. పలువురు దాతలు కూడా విద్యార్థిని చదువుకు ఆర్థికసాయం అందించేందుకు ముందుకు వస్తున్నారు.

# కేటిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటిఆర్ జన్మదిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయజేసిన ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి..

# సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్ లో మాజీ అగ్నివీరులకు 10 శాతం రిజర్వేషన్: కేంద్ర హెూంశాఖ

న్యూఢిల్లీ ప్రజావినికిడి,:
మాజీ అగ్నివీరులకు సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీలలో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు మాజీ అగ్నివీరులను వివిధ ర్యాంకులలో భర్తీ చేసుకోనున్నామని బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ బుధవారం ప్రకటించారు. వారికి వయో సడలింపు కూడా ఉంటుందని వెల్లడించారు. నాలుగేళ్ల అనుభవం, శిక్షణ పొందిన అగ్ని వీరులు భద్రతా బలగాలకు ఆదర్శవంతమైన అభ్యర్థులు అవుతారని హెూం మంత్రిత్వ శాఖ గుర్తించిన నేపథ్యంలో బీఎస్ఎఫ్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, హెూంమంత్రి అమిత్ షా మార్గనిర్దేశనంలో అగ్నివీరులకు రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించామని హెూం మంత్రిత్వ శాఖ ప్రకటించింది. బీఎస్ఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా లక్ష్యంగా నిర్దేశించుకున్నారని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించింది.
ఇక మాజీ అగ్నివీరులను చేర్చుకునేందుకు సీఐఎస్ఎఫ్ కూడా సిద్ధంగా ఉందంటూ కేంద్ర హెూంశాఖ మరో ట్వీట్‌లో వెల్లడించింది. మాజీ అగ్ని వీరులకు వయసు, శారీరక సామర్థ్య పరీక్షలో సడలింపులు ఉంటాయని, కానిస్టేబుల్



పోస్టులకు 10 శాతం రిజర్వేషన్ పొందుతారని సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ పేర్కొన్నారు.
మరోవైపు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) కూడా మాజీ అగ్నివీరులకు రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో, అగ్నివీరులకు వయస్సు, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్‌లలో సడలింపులు పెంచుతున్నట్టు హెూం శాఖ ప్రకటనలో పేర్కొంది. భద్రతా బలగాల బలోపేతానికి ఈ నిర్ణయం దోహదపడుతుందని డైరెక్టర్ జనరల్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక సశస్త్ర సీమాబల్‌లో (ఎస్ఎస్‌బీ) కూడా అగ్నివీరులకు కోటా లభించనుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.
కాగా సాయుధ బలగాల్లో నియామకం కోసం జూన్ 2022లో కేంద్ర ప్రభుత్వం 'అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ స్కీమ్'ను ప్రకటించింది. 17 నుంచి 21 ఏళ్ల మధ్య వయసున్న యువకులను మాత్రమే ఎంపిక చేస్తారు. నాలుగేళ్ల సేవకు ఉద్దేశించి వీరిని ఎంపిక చేస్తారు. అయితే వీరిలో 25 శాతం మందిని మాత్రమే నాలుగేళ్ల తర్వాత కూడా ఈ వ్యవస్థలో కొనసాగనిస్తారు. మిగతా 75 శాతం మందిని ప్యాకేజీతో పదవీ విరమణ చేయిస్తారు. అయితే నాలుగేళ్ల పదవీకాలం తర్వాత ఈ 75 శాతం మంది అగ్నివీరుల భవిష్యత్ ఏంటని విపక్ష పార్టీలు ప్రశ్నిస్తున్న విషయం తెలిసిందే.

# ఫోటోగ్రాఫర్ లను ప్రభుత్వం ఆదుకోవాలి..

## రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్.




ప్రజావినికిడి, (ముషీరాబాద్):
ఫోటోగ్రాఫర్స్ లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,సెంట్రల్ జోన్ అధ్యక్షులు జగదీష్ అన్నారు.బుధవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ సిటీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సెంట్రల్ జోన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం అదే విధంగా ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ లో ఈనెల 26 నుండి 28 వరకు జరుగు ఫోటో గ్రాఫర్స్ ఎగ్జిబిషన్ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సెంట్రల్ జోన్ అధ్యక్షులు జగదీష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ ల పరిస్థితి దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ ప్రభుత్వాలు వచ్చినా కూడా తమకు హామీలు ఇవ్వడమే తప్ప ఆదుకోవడం లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలను ఇచ్చి మరిచిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిన పోవడం విడ్డూరంగా మారిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ రెండు లక్షలకు పైగా జనాభా ఉన్నామని మమ్మల్ని ఆదుకోకపోతే ప్రభుత్వాలు తీవ్ర మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమను గుర్తించి ఆదుకోవాలని అర్హులైన ఫోటోగ్రాఫర్స్ కు ప్రభుత్వ గుర్తింపు కార్డులను అందజేయాలన్నారు. ఆపదలో ఉన్న వీడియో,ఫోటోగ్రాఫర్స్ కుటుంబాలకు తామే చందాలు వేసుకుని ఆదుకుంటున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ
కార్యక్రమంలో సెంట్రల్ జోన్ వైస్ ప్రెసిడెంట్ నితిన్, సెక్రెటరీ చంద్రమోహన్,ట్రెజరర్ సాంబశివరావు, జాయింట్ సెక్రెటరీ ఆషీర్, విజయ్, విశ్వనాథ్,జావిద్, నర్సింగ్ రావు, అరవింద్,జిన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్పేట్ డివిజన్ చెన్నారెడ్డి నగర్ లో నూతన సీసీ రోడ్డు పనులను అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ వాసులతో కలిసి నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు.అలాగే ఎస్ఎఫ్ఏ సిబ్బందితో కలిసి చెన్నారెడ్డి నగర్ లో పర్యటించి ఎక్కడ కూడా చెత్త లేకుండా చూసుకోవాలని, బోనాల పండుగను దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు రోడ్లపై ఉన్నటువంటి చెత్తని తీసేసి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్ఎఫ్ఏ సిబ్బంది పాషా,ప్రణయ్, బిఆర్ఎస్ నాయకులు చిమ్మి, సంతోష్ చారి, అశోక్,స్థానిక బస్తీ ప్రజలు శ్రీకాంత్, బాబురావు,ఎల్లయ్య, భూదేవి,మంగ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# మోడీని తెలంగాణ బిజేపి ఎంపీలు నిలదీయాలి..

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి జై స్వరాజ్ పార్టీ మార్ల ఆంజనేయులు డిమాండ్..**

**ఆంధ్రప్రదేశ్,బీహార్ లకు పెద్దపీట..**

**కేంద్రానికి మద్దతిచ్చిన రాష్ట్రాలకు వేల కోట్లు ఇచ్చారు..**

**కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం ఉక్కు కర్మాగారం, నవోదయ విద్యాలయాలు,రైల్వే లైన్లను పట్టించుకోలేదు..**

**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఏది..?**

**జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మార్ల ఆంజనేయులు విమర్శలు..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):
కేంద్ర బడ్జెట్లో బీహార్, ఆంధ్రకి తప్ప ఎవరిని పట్టించుకోలేదని ఇది మోడీ కుర్చీ కాపాడుకోవడం కోసం పెట్టిన బడ్జెట్ లాగా ఉందనీ
ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మార్ల ఆంజనేయులు విమర్శించారు. బుధవారం చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఏపీకీ పోలవరం నిర్మాణనికి 15 వేల కోట్లు ఇస్తామంటున్న కేంద్రప్రభుత్వం.. తమ ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరని ప్రశ్నించారు. వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు తెలంగాణకు కేటాయించాలన్నారు. కేంద్ర బడ్జెట్?లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించినట్టు కనిపిస్తోందన్నారు. మొదటి నుండే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు.ఆంధ్రా, బీహార్ కు మాత్రం అన్ని విధాలుగా నిధులు ఇచ్చారని తెలిపారు. అయితే దానికి తాము ఎలాంటి విమర్శలు చేయడంలేదన్నారు. అదే సందర్భంగా పునర్విభజన చట్టంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.మద్దతు ఇచ్చే పార్టీలతో లాలూచీ పడిన బడ్జెట్ ఇది అని విమర్శించారు. తెలంగాణకు నిధులు కేటాయింపులో పూర్తిగా విఫలం అయినందుకు కేంద్ర ఎంపీలు వెంటనే ప్రధాని మోడీని నిలదీయాలని సూచించారు. రాష్ట్రానికి నిధులు తేనప్పుడు 8మంది బీజేపీ ఎంపీలు ఎందుకు ఉన్నట్లు అని ప్రశ్నించారు.బడ్జెట్?ను మరోసారి సవరించి తెలంగాణకు నిధులు విడుదల చేయాలన్నారు. నిధులు విడుదల చేసేంత వరకూ చేయని యెడల బిజెపి ఎంపీలు మీరు తెలంగాణ రాష్ట్రానికి ఉన్నా లేకపోయినట్లే పోరాడుతూనే జై స్వరాజ్ పార్టీ ఉంటారని స్పష్టం చేశారు.బడ్జెట్లో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఉక్కు కర్మాగారం నవోదయ విద్యాలయాలు రైల్వే లైన్లు తదితర అంశాలను పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ములుగు యూనివర్సిటీ అదనపు నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఎందుకు కల్పించలేదని నిలదీశారు.
తెలంగాణలో 8 ఎంపీ పార్లమెంటు స్థానాలను ప్రజలు గెలిపిస్తే కనీసం కృతజ్ఞత చూపలేదని మోడీ సర్కారుపై ధ్వజమెత్తారు.
ముఖ్యంగా బీహార్ కు 58వేల కోట్లు ఆంధ్రప్రదేశ్ కు15 వేల కోట్లు కేటాయించడంలో ఆంతర్యం ప్రజలకు అర్థం అయ్యిందని విమర్శించారు.
ఆహార సబ్సిడీ ప్రజా పంపిణీ గ్యాస్ సబ్సిడీ పెట్రోలియం ఎరువులు యూరియా అంగన్వాడీలకు బడ్జెట్ తగ్గించడం శోచనీయమని ఇది దారుణమని జై స్వరాజ్ పార్టీనాయకులు పేర్కొన్నారు.బడ్జెట్ పోరాటంలో ముందుకు రావాలని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ వస్తే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని చెప్పారు.అయితే బడ్జెట్ పై కేంద్రాన్ని నిలదీయకుండా నాయకులు తప్పించుకునే మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.గత పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ దొంగచాటుగా బిజెపి ఎంపీలను గెలిపించారని ఈ సందర్భంగా విమర్శించారు.బిజెపి బిఆర్ఎస్ అంతర్గతంగా కలిసి ఉన్నాయని దానికి ఇదే నిదర్శనం అని అన్నారు.బిజెపి ఎంపీలు తెలంగాణకు ఒక్క రూపాయి కూడా తేనప్పుడు మీరు తక్షణమే రాజీనామా చేయాలని మండి పడుతున్న ఓటర్స్ జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మార్ల ఆంజనేయులు దుయ్యబట్టారు.

# టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## డాక్టర్ రియాజ్




ప్రజావినికిడి, (నాంపల్లి):
టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్)ను బుధవారం హైదరాబాద్ జిల్లా సంఘం కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ, తెలంగాణ సాధనలో ఉద్యోగుల త్యాగాలు మరువరానివని, ఉద్యగుల వల్లనే తెలంగాణ ఆవిర్భావం జరిగిందని కొనియాడారు. ఉద్యమకాలంలో ఉద్యోగులతో కలిసి పని చేసిన మధుర స్మృతులను గుర్తు చేశారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశించారు.డాక్టర్ రియాజ్ కు జగదీశ్వర్, డాక్టర్ ముజీబ్ లు కలిసి సన్మానించారు. ముజీబ్ మాట్లాడుతూ, డాక్టర్ రియాజ్ హయాంలో గ్రంధాలయ సంస్థ పూర్తిగా అభివృద్ధి చెంది దేశంలోనే ఆదర్శ%శీ%గా నిలవాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర సంఘం సహా అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామారావు, హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షుడు కే.శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్,నాల్గో తరగతి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం జ్ఞానేశ్వర్, గంగాధర్,ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ తనిఖీల్లో పట్టుబడ్డ గంజాయి..

## వ్యక్తి అరెస్టు రిమాండ్ కు తరలింపు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్మకాల పై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ నేపథ్యంలో ఏలికట్ట గ్రామ శివారులో అక్రమ గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులుల నిర్వహించిన తనిఖీల్లో 500 గ్రాముల గంజాయిని పట్టుబడింది. గంజాయిని స్వాధీనం చేసుకొని,అమ్మకాలు సాగించే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ధూల్పేట్ నుంచి తరుణ్ జోష్ జైన్ అనే వ్యక్తి అక్రమంగా గంజాయిని కొనుగోలు చేసి ఫరూఖ్ నగర్ మండలంలోని ఏలికట్ట గ్రామంలో గంజాయి అమ్మకాలు సాగించే ప్రయత్నాల్లో ఎక్సైజ్ శాఖ అధికారులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు.ఎక్సైజ్ సీఐ పి.శేఖర్ ఆధ్వర్యంలో,ఎస్సైలు శ్రీనునాయక్,సునీత తదితర పోలీసు సిబ్బంది తో కలిసి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి 500 గ్రాముల గంజాయిని పట్టుకున్న షాద్ నగర్ ఎక్సైజ్ సిబ్బందని ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్రెడ్డి, రంగారెడ్డి డిప్యూకటి కమిషనర్ ధశరథ్, సరూర్నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్.ఉజ్వల రెడ్డిలు అభినందించారు.ద

# 8:8చొప్పున జాతీయ పార్టీల ఎంపీలు ఉన్నా 8 పైసలు తీసుకురాలే

## : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్..




ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో భాగంగా రెండవ రోజైన బుధవారంరోజు నిర్వహించిన సమావేశంలో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ చేపట్టిన తీర్మాన చర్చపై ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సహచర ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడుతూ,నిన్న కేంద్రంలోని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా ఉంది. తెలంగాణ ప్రజలను వంచించి 8,8 ఎంపీల చొప్పున జాతీయ పార్టీలకు ఉన్నా 8 పైసలు కూడా తీసుకురాలేదు. గత పదేళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ పైన కక్షపూరితంగా వ్యవహరిస్తూ విభజన హామీలను విస్మరిస్తూ తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసింది.అయినా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కెసిఆర్ మార్గదర్శకత్వంలో గత పది ఏళ్ల కాలంలో సొంత వనరులను పెంచుకుంటూ దేశ తలసరి ఆదాయాన్ని మించిన అభివృద్ధితో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశాం. దేశంలోని జనాభాలో 2.5% జనాభాతో రెట్టింపు జిడిపి తో పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశాం.దీంతో దేశంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాలలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని, ఇంతలా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి అభివృద్ధిలో మరింత ఊతమిచ్చేది పోయి తెలంగాణను బిఆర్ఎస్ లేకుండా, కెసిఆర్ లేకుండా చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం నిధులు కేటాయించకపోవడం దారుణం. విభజన చట్టంలో ఇరు రాష్ట్రాల ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడారే తప్పా తెలంగాణ గురించి ఏరోజు మాట్లాడలేదు. ఆర్టికల్ - 3 ప్రకారం చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యం అనే ధోరణితో కొట్లాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్ల కాలంలో కెసిఆర్ మార్గదర్శకత్వంలో ఎంతో అభివృద్ధి చేశాం. ఇంత జరుగుతున్నా సీఎం రేవంత్ రెడ్డి స్పీకర్ అనుమతితో కేంద్ర బడ్జెట్ పై తీర్మానం చేస్తామంటూ కొత్త నాటకానికి తెర లేపారు.కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం బడ్జెట్ కేటాయించలేదని చెబుతూనే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు,రైతు రుణమాఫీ చేస్తామంటూ చెప్పి కేంద్రంపై నెపం మోపి పథకాలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డితో సహా పలువురు మంత్రులు జూలై 15న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసినపుడే తెలంగాణకు ఎటువంటి ఐఐటీ ఇవ్వలేమని చెబితే నాడు చెలించని సీఎం రేవంత్ రెడ్డి నిన్న బడ్జెట్ పై మాట్లాడుతున్నారు. బిజెపితో లోపాయ కారి ఒప్పందం చేసుకొని కుమ్మక్కు రాజకీయాలతో తన కేసుల నుండి బయట పడేందుకు,కుర్చీని కాపాడుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారు.దీనిని ప్రజలు గమనిస్తున్నారు.
తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతున్నా కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ నోరు ఎందుకు మెదపరు.సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించారు.అంటే వీళ్లు మాట్లాడేది ఢిల్లీలో ఒక మాట..గల్లీలో ఒక మాట.
కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని తెలంగాణ ప్రజలు సహించరు. తెలంగాణకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ పార్టీ ఊరుకునే ప్రసక్తే లేదని తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని అన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): జులై 24,
టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చిందని టీపీసీసీ రాష్ట్ర ఆదివాసీ గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్ అన్నారు.తెలంగాణపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసిందని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. గతంలో ఉన్న నలుగురు ఎంపీలకు రెట్టింపు 8 మంది ఎంపీలు అయిప్పటికి రాష్ట్రానికి నిధులు రాకుండా చేశారని ఇది రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా స్థాయిలో బిజెపి నాయకులకు బాధ్యతలు....

### నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి నాయకులకు ఓబీసీ మోర్చాలో జిల్లాస్థాయిలో బాధ్యతలు ఇవ్వడం జరిగింది,మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మంగేష్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందన దివాకర్ చేతుల మీదుగా ప్రగతి నగర్ కు చెందిన ముఖేష్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రచార కార్యదర్శిగా మరియు ఎల్ల స్వామి జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా నియామక పత్రాలు అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా స్థాయిలో పదవులు తీసుకున్న నాయకులు పార్టీ ఓబీసీ మోర్చాలని మరింత నిజాంపేట కార్పొరేషన్ లో బలోపేతం చేయాలని ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందన దివాకర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిపిన బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుంనగర్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద టిఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులను ఆహ్వానించి వారి చేతుల మీదుగా కేక్ కట్ చేపించి కార్మికులను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా జైహిందు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మంత్రిగా రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారుఈ కార్యక్రమంలో వివిధ బస్తిల అధ్యక్షులు లక్ష్మణ్,విట్టల్ ముదిరాజ్,సిహెచ్ దాసు, సత్యరాజు,సాయిలుయాదవ్,రాయిరాజేష్,వినోద్,జైపాల్ రెడ్డి,మైలారంరాజు,అనిల్ రెడ్డి,రవికుమార్, నర్సింలు,డివిజన్ యూత్ అధ్యక్షులు రాయి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి గ్లోబల్ స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్ లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోనిచంద్రగిరి నగర్ శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో క్యాబినెట్ ఎలక్షన్ లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి,ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..







ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): మాజీ మంత్రివర్యులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) లో బీఆర్ఎస్ పార్టీ యువజన అలాగే విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్త దానం చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,పల్లె రవి కుమార్ గౌడ్, ఆంజనేయ గౌడ్, స్వామి యాదవ్,తుంగ బాలు,రాకేష్ రావు, దుందిగల్ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భారత్ కుమార్,విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా అసెంబ్లీలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్,మహబూబ్ నగర్ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## బోనాల పండుగ వేడుకలకు రావాల్సిందిగా ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు కు ఆహ్వానం.



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని శంభిపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజుని బుధవారం కత్బుల్లాపూర్ కు చెందిన వివిధ కాలనీల ప్రజలు కలిసి బోనాల పండుగ వేడుకలకు రావలసిందింగా ఆహ్వానించారు.

## జనగాం వ్యవసాయ మార్కెట్ కమిటీ కో-ఆప్షన్ సభ్యునిగా వరంగల్ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ కె.ఉపేందర్ రెడ్డి..

### బాధ్యతలు స్వీకరణ..



**ప్రజావినికిడి, (జనగాం):జులై 24:**
జనగాం నియోజకవర్గం, చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ కో-ఆప్షన్ సభ్యునిగా పిఏస్ ఇసి రెండు మండలాల చైర్మన్, వరంగల్ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ కె.ఉపేందర్ రెడ్డి నియమితులయ్యారు అనంతరం కో- ఆప్షన్ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగాం నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అనిల్ షిండే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని న్యూ లాల్ బహదూర్ నగర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ షిండే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అలాగే న్యూ లాల్ బహదూర్ నగర్ కమిటీ సభ్యులు బిజెపి నాయకులు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు నిల్..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): జులై 24,
కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు యరమల రామ్ రెడ్డి అన్నారు.
తెలంగాణపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసిందని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. గతంలో ఉన్న నలుగురు ఎంపీలకు రెట్టింపు 8 మంది ఎంపీలు అయిప్పటికి రాష్ట్రానికి నిధులు రాకుండా చేశారని ఇది రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల చలో ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చెయ్యండి..

### ఏఐటీయూసీ నాయకుల పిలుపు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ఈ నెల జూలై 26 న భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని కోరుతూ బుధవారం జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద గల భవన నిర్మాణ కార్మికుల అడ్డ వద్ద భవన నిర్మాణ కార్మికులకు పిలుపు ఇచ్చారు.భవన నిర్మాణ కార్మికులఅడ్డ అధ్యక్షుడు, సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,అధ్యక్షుడు హరినాథ్ లతో కలిసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు లేనిదే భవనాలు లేవని కానీ ఆ భవనాలు నిర్మించే కార్మికులకు స్వంత ఇండ్లు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,15 సంవత్సరాల క్రితం సీపీఐ, ఏఐటీయూసీ పోరాటాల వల్ల తెచ్చుకున్న సంక్షేమ చట్టలే నేటికి కొనసాగుతున్నాయని కావున పెరిగిన అవసరాల కోసం చట్టాలలో మార్పులు రావాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం వసూలు చేస్తున్న సెస్ ద్వారా వస్తున్న నిధులను భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేస్తే ప్రతి ఒక్కరికి ఉచిత విద్య,వైద్యం అందించవచ్చని అన్నారు.ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 5 లక్షల నుండి10 లక్షలకు పెంచాలని,సహజ మరణానికి 5 లక్షలకు పెంచాలని,58 సంవత్సరాలు పైబడిన వారికి 4 వేల పెన్షన్ ఇవ్వాలని,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్తో ధర్నా నిర్వహిస్తున్నామని కావున ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సామెల్, ముసలెయ్య,రవి,ఆశప్ప,యాదగిరి, రాములు,ఆరోగ్యం , వెంకటేష్,యాకయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు...

### కెఎస్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న సైదప్ప కాలనీవాసులు..





ప్రజావినికిడి,(నిజాంపేట్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సైదప్ప కాలనీకి చెందిన బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ కె.కిరణ్ గౌడ్, నాని గౌడ్,రాజు, అనిల్,దామోదర్, సురేంద్ర,రాజీవ్ తదితరులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చేస్తున్న మంచిపలను దృష్టిలో పెట్టుకొని వారి నాయకత్వం, అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం అని అన్నారు. సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కెఎస్ఆర్అభిమానులు పాల్గొన్నారు.

## జన రంజక బడ్జెట్...

### ప్రధాని మోడీకి భాజాప నేతల పాలాభిషేకం...



ప్రజావినికిడి,(అంబర్పేట్):జూలై 24,
ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం జనరంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి డీడీ కాలనీ, వాటర్ వర్క్స్ చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.కృష్ణగౌడ్,డివిజన్ బిజెపి అధ్యక్షుడు చుక్క జగన్, బిజెపి నాయకులు అచ్చిని రమేష్, జి.మల్లేష్, అడప చంద్రమౌళి, ప్రవీణ్ కుమార్,పల్లె వెంకట్ గౌడ్, ఏ.వెంకటేష్ గౌడ్, ఎం.మల్లారెడ్డి, ఆర్.రామ్ రెడ్డి, బి.రాజు,శ్రీమతి విజయలక్ష్మి ,ముఖేష్ గౌడ్,సునీల్,గణేష్, చిట్టి బాబు,హరి నాయక్ తధితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613


# మెగా లెదర్ పార్క్ లలో పరిశ్రమలు పునః ప్రారంభించాలి...

## ప్రభుత్వానికి తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ జేఏసీ చైర్మన్ డా:ఆరేపల్లి రాజేందర్ వినతి..

ప్రజావినికిడి,(హైదరాబాద్):జూలై 24,
తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్ డా:ఆరేపల్లి రాజేందర్ డీజీఎం ఎన్టిపిసి, కన్వీనర్ పూసపాటి శ్రీనివాస్ అన్ని పార్టీల శాసనసభ పక్ష నేతలు కూనంనేని సాంబశివరావు, అహ్మద్ బిన్ అబ్దుల్ బలల,వేముల వీరేశం లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈనెల 23 నుంచి జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో తెలంగాణకు ప్రకటించిన రెండు మెగా పార్కులను వెంటనే ప్రారంభించి ట్రైనింగ్ పొందిన ఆర్టీజన్స్ తో పాటు దళిత,మాదిగ,మాదిగ ఉప కులాల యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ఉమ్మడి జిల్లాలలో ఉన్న ఎల్ ఐడిసిఏపి భూములు అన్యాక్రాంతం కాకుండా దశల వారీగా రాష్ట్రమంతట లెదర్ పరిశ్రమలు స్థాపించి నూతన టెక్నాలజీకి అనుగుణంగా పరిశ్రమలు స్థాపించి యువతకి ఉద్యోగ, ఉపాధి కల్పించాలని కోరారు.అదేవిధంగా దీనికి సపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రస్తుత టిజి ఎల్ ఐపిసి కి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ లో ఎల్ ఐడిసిఏపి కు సపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించి చైర్మన్ మరియు డైరెక్టర్ లను నియమించింది. ఎస్సీ సబ్



ప్లాన్ నిధులు కేటాయించి ఆటోమొబైల్ షాప్ లకు కృషి తో పాటు 4 వేల పెన్షన్ ఇచ్చి అట్టడుగు వర్గాలను అభివృద్ధికి అమలు చేస్తున్నట్లుగా తెలంగాణ లో మాదిగలకు టిజిఎల్ ఐపిసి చైర్మన్ మరియు డైరెక్టర్లను నియమించి 3 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి,చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఆర్థిక అభివృద్ధికి అంబేద్కర్ అభయ హస్తం కు 12 లక్షలరూపాయల స్కీం వెంటనే ప్రారంభించి మాదిగ మాదిగ ఉపకులాలను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఈ అంశంపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నించాలని కోరారు.గత పది సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఎల్ ఐడిసిఏపి భూములను పరిరక్షించాలి. ప్రస్తుత



టిజిఎల్ ఐపిసి ని పునః రుద్దరించి నూతన కమిటీని ఏర్పాటు చేసి చైర్మన్ మరియు డైరెక్టర్లను నియమించాలి. సపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 3 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలి. ఎల్ ఐడిసిఏపి ద్వారా ట్రైనింగ్ పొందిన ఆర్టిజన్స్ 1,20,000 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. అన్ని కులవృత్తులను ఆదుకున్నట్లుగా మాదిగ, మాదిగ ఉపకులాలకు కూడా ఇన్సూరెన్స్ పెన్షన్స్ ఇతర సౌకర్యాలు అందించాలి. తెలంగాణలో ఐటీ హబ్ లాగా లెదర్ గూడ్స్ హబ్ ఇండస్ట్రీ గా కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో మొలుగు రాజు,సతీష్, జాన్,సాయికుమార్ డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఆర్ టి సి డిపోలో ప్రమాద రహిత వారోత్సవాల నిర్వహణ..

## డిపో మేనేజర్ ఉష అధ్యక్షతన ఈ కార్యక్రమం..

## ముఖ్యఅతిథిగా పట్టణ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్..




ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని షాద్నగర్ డిపోలో డిపో మేనేజర్ ఉష అధ్యక్షతన ప్రమాద రహిత వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తేదీ 24 జులై 2024 నుండి 30 జులై 20 24 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపిన డియం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ పట్టణ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ పాల్గొని డ్రైవర్లకు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఐ అర్జున్ కుమార్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్.ఎం అలీ,సూపర్వైజర్లు, గ్యారేజీ సూపర్వైజర్లు, సిబ్బంది డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యకు కనీసం 20% నిధులు కేటాయించాలి..

## తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి తెలంగాణ రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తల డిమాండ్..

ప్రజావినికిడి, (హైదరాబాద్):జూలై 24,
బసీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ అభివృద్ధి కోసం తెలంగాణ బడ్జెట్లో 20% నిధులు కేటాయించేటట్లు ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టడానికి మేధావులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ప్రో.కే.చక్రధర్ రావ్ అధ్యక్షతన జరిగినది. సమావేశంలో ప్రో.హరగోపాల్ మాట్లాడుతూ,ప్రభుత్వ విద్యా విధానాలు ప్రజలకు అనుకూలంగా ఉంటే విద్య అనేది ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది. అదేవిధంగా సామాజిక చైతన్యం పెంచి సామాజిక అభివృద్ధికి తోడ్పడుతుంది. అట్టడుగు వర్గాల సామాజిక హోదాను కూడా పెంచుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పాలనలో విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.2014లో విద్యకు కేటాయించిన నిధులు 10,89% కాగా 2023-24 వాటికి 8.6 శాతానికి తగ్గింది. అత్యంత ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ప్రతి సంవత్సరం ఒక శాతం నిధులు విద్యకు తగ్గించుకుంటు వచ్చారు.
నిన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యకు 2.66 కేటాయించడం అలాగే యు.జి.సి.గ్రాంట్స్ 60% నిధులు తగ్గించడం చాల ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు.ఇక వికాసిత భారత్ ఎట్లా మారుతుందో కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు. ప్రో. కే.లక్ష్మినారాయణ దక్షిన భారతదేశంలోని తమిళనాడు,కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రానికన్నా రెండు మూడు రెట్లు ఎక్కువగా విద్యకు కేటాయిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఒకప్పుడు విద్యకు 17శాతం వరకు కేటాయించిన సందర్భం ఉన్నది.కానీ రాను



రాను విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురి అవ్వడమే కాకుండా ఏవగింపుకు గురవుతూ వస్తున్నది.
కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో ప్రకటించిన మేరకు కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో విద్యకు కేటాయింపులు పెంచలేదు. గత దశాబ్ద కాలంగా విద్యకు మూలధన వ్యయం ఒక్క శాతం కూడా పెంచలేదంటే కొత్త పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను స్థాపించలేదనేది అర్థమవుతుంది. కేటాయించిన కొద్దిపాటి నిధులు అధ్యాపకుల, ఉపాధ్యాయుల, ప్రొఫెసర్ల జీతాలకే సరిపోయాయి అంటే గత ప్రభుత్వాలు ఒక విధానంగా ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రైవేటు,కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్నాయి.
కనుక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం 20% నిధులు కేటాయిస్తే తప్ప ఇంతవరకు విద్యకు జరిగిన విధ్వంసాన్ని అరికట్టలేము.అందుకే ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో కనీసం 20% నిధులు విద్యకు కేటాయించాలని మేము డిమాండ్ చేస్తున్నాము.ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుల,ప్రధాన కార్యదర్శి వై.అశోక్ కుమార్,పి.నాగిరెడ్డి, యం.సోమయ్య డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,కె.నారాయణ, యం.యన్ కిష్టప్ప, కె.రవిచందర్, యస్. ప్రదీప్ పివైఎల్ రాష్ట్ర



అధ్యక్షులు, పెద్దింటి రామకృష్ణ పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు,జంగయ్య యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,కె.రమేశ్ టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, యం.రాఘవచారి పాలమూరు అధ్యయన వేదిక, యం.ప్రకాశ్ రావు ఉపాధ్యాయ దర్శిని పత్రిక సంపాదకులు,పుట్టా లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,బి.ముత్యాలు టీపీటీఎఫ్, పి.మహేశ పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు,కె.సుబ్బారావు,టి ఆర్ ఈ ఐ టి ఏ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ గండిమైసమ్మలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశాల మేరకు బుధవారం మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం వర్సెస్ కెటిఆర్



**హైదరాబాద్ జులై 24 ప్రజావినికిడి:**
కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపు అంశంపై అసెంబ్లీ సమావేశాలు వాడీవేడీగా సాగాయి. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని బుధవారం శాసనసభలో ముక్తకంఠంతో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అధికార విపక్షాల మధ్య మాటల యు ద్ధం నడిచింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ కెటిఆర్ మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం కొనసాగింది. ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి మాట్లాడుతూ, కెటిఆర్ అవగాహనారాహిత్యంతో సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు కెసిఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దీనిపై కెటిఆర్ స్పందిస్తూ 'మాకు జవాబు చెప్పండి చాలు, మీ స్థాయి మేము చాలా%ా% మీకు కెసిఆర్ అక్కర్లేదు అని అనడంతో రే వంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రే వంత్‌రెడ్డి మాట్లాడుతూ, తండ్రి పేరు చెప్పుకొని తాను మంత్రిని కాలేదని, కింది స్థాయి నుంచి ఎది గి ముఖ్యమంత్రిని అయ్యానని పేర్కొన్నారు. కెటిఆర్‌ది మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నానని, అంతకంటే దారుణమని ఎద్దేవా చేశారు.ఆ వెంటనే కె టిఆర్ స్పందిస్తూ, రేవంత్ రెడ్డి పేమెంట్ కోటాలో సిఎం అయ్యారని మేమూ అనొచ్చునని బదులిచ్చా రు. తండ్రి పేరు చెప్పుకొని వచ్చానని సిఎం రాహుల్‌గాంధీని అంటున్నారో..రాజీవ్‌గాంధీని అంటున్నారో తెలియదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మళ్లీ కౌంటర్ ఇస్తూ, పేమెంట్ కోటాలో సిఎంను కాలేదని, ఇటీవల బిఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి చీకటి ఒప్పందాలు చేసుకుని వచ్చారని ఆరోపించారు. అందుకు కెటిఆర్ స్పందిస్తూ రేవంత్ రెడ్డి చిన్న వయస్సులోనే సీఎం అయ్యారని, చిన్న వయస్సులోనే సీఎం అయినందుకు రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కష్టపడే ఈ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. తాము ఏం మాట్లాడాలో కూడా మీరే చెబితే ఎట్లా ..? మంత్రులను, స్పీకర్‌ను ఉద్దేశించి కెటిఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర హక్కులను శాసించి సా ధించుకోవాలని, యాచిస్తే ఏమీ రాదని అన్నారు. కేంద్రం వివక్షను ఎండగట్టడంలో తాము సహకరిస్తామని తెలిపారు.

**ఇంతకాలానికి కాంగ్రెస్ సర్కార్‌కు ఢిల్లీతత్వం బోధపడింది**బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, కేంద్రం నుంచి రావలసిన నిధుల కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నం చేశామని కెటిఆర్ అన్నారు. కేంద్రం సాయం చేయకపోయినా రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంతకాలానికి ఢిల్లీతత్వం బోధపడిందని పేర్కొన్నారు. తెలంగాణ హక్కులు ఎవరు హరించినా వారి మెడలు వంచుతామని స్పష్టం చేశారు. విభజన సమయంలో తెలంగాణ హక్కుల కోసం ఎంతో పోరాడామని, మోదీ సర్కారుపై తెలంగాణ కోసం అనేక పోరాటాలు



చేసినట్లు వ్యాఖ్యానించారు. బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మీకేం ఇబ్బందని కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశిస్తూ కెటిఆర్ ప్రశ్నించారు.



# ఫ్యామిలీతో ప్యారిస్ కు మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీతో కలిసి పారిస్ కు పయనమయ్యారు. ఒలింపిక్స్ ను వీక్షించేందుకు ఆయన అక్కడికి వెళ్లారు. ప్రస్తుతం లండన్ లోని హైడ్ పార్క్ లో క్లీంకార తో కలిసి ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు.

ఈ ఫోటోలను ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఫోటో కొన్ని క్షణాల్లోనే వైరల్ అయింది. ఈనెల 26 నుంచి ప్యారిస్ వేదికగా ఒలింపిక్స్ క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయి. రేపు ప్రారంభోత్సవ వేడుకలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు చిరు ఫ్యామిలీతో కలిసి అక్కడికి వెళ్లారు.సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం మెగాస్టార్ నటిస్తున్న “విశ్వంభర” మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. త్రిష హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకి వశిష్ట దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు రామ్ చరణ్ “ గేమ్ ఛేంజర్” తో బిజీ గా ఉన్నారు. శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ కియారా అద్వానీ కథానాయక. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టాలీవుడ్‌లోకి మరో మలయాళ బ్యూటీ!

టాలీవుడ్ లోకి ఇతర భాషల హీరోయిన్లను ఇంపోర్ట్ చేసుకోవడం ఎప్పటి నుంచో జరుగుతున్నదే. ఫ్రెష్ నెస్ కోసమో, క్రేజ్ కోసమో, అందాల ఆరబోతకు అడ్డుచెప్పరనో తెలియదు కానీ.. ఒకప్పుడు మన దర్శక నిర్మాతలు బాలీవుడ్ హీరోయిన్ల వైపు చూసేవారు. కోట్లు కుమ్మరించి ఉత్తరాది భామలను తీసుకొచ్చేవారు. తర్వాతి రోజుల్లో కన్నడ కస్తూరీలు, మలయాళ ముద్దుగుమ్మలను తీసుకొచ్చారు. ప్రస్తుతం తెలుగులో పరభాషా కథానాయిక హవానే కొనసాగుతోంది. ఈ క్రమంలో మాలీవుడ్ భామ మమిత బైజు తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ‘ప్రేమలు’ వంటి డబ్బింగ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది మమిత బైజు. తన క్యూట్ లుక్స్, ఎక్స్ప్రెషన్స్, స్మైల్ తో ఆకట్టుకొని అమ్మడు యూత్ కి క్రష్ గా మారిపోయింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడం, ఎస్.ఎస్. రాజమౌళి లాంటి స్టార్ డైరెక్టర్ ప్రశంసలు అందుకోవడంతో.. టాలీవుడ్ ఫిలిం మేకర్స్ దృష్టి మమిత మీద పడింది. ఇప్పటికే ఆమె కొన్ని తెలుగు ప్రాజెక్ట్‌ల కోసం చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వచ్చాయి. ఇప్పుడు తాజాగా మమిత బైజు తన మొదటి తెలుగు చిత్రానికి సైన్ చేసిందని, అది కూడా మైత్రీ మూవీ మేకర్స్ లాంటి అగ్ర నిర్మాణ సంస్థలో అని టాక్ వినిపిస్తోంది. ‘లవ్ టుడే’ ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ తో మైత్రీ మూవీ మేకర్స్ ఓ స్ట్రెయిట్ తెలుగు మూవీ రూపొందించనున్నట్లు సమాచారం. దీని కోసం మమితా బైజుని హీరోయిన్ గా ఎంపిక చేసుకున్నారనే మాట వినిపిస్తోంది. ఇదొక రొమాంటిక్ ఎంటర్టైనర్ అని, తమిళ మలయాళ భాషల్లోనూ రిలీజ్ చేసే ఆలోచనతో ప్రదీప్ కు జోడీగా మమితను ఫిక్స్ చేసినట్లుగా చెప్పుకుంటున్నారు. ఈ ఏడాదే సెట్స్ మీదకు తీసుకెళ్లాలని మేకర్స్ భావిస్తున్నారని తెలుస్తోంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ రానుంది. మమిత బైజు 2017లో ‘సర్వోపరి పాలక్కారన్’ అనే మలయాళ సినిమాతో తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత ‘కృష్ణం’, ‘స్కూల్ డైరీ’, ‘ఆపరేషన్ జావా’, ‘ఖో ఖో’, ‘సూపర్ శరణ్య’, ‘ప్రణయ విలాసం’, ‘రామచంద్ర బాస్ & కో’ వంటి చిత్రాల్లో అలరించింది. గతేడాది వచ్చిన ‘ప్రేమలు’ మూవీతో తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇది తెలుగులోనూ మంచి వసూళ్లను సాధించింది. ‘రెబల్’ చిత్రంతో కోలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఇదే క్రమంలో టాలీవుడ్ లో అడుగుపెట్టబోతున్నట్లు టాక్ నడుస్తోంది. ఇదే నిజమైతే ఈ మలయాళ బ్యూటీ తెలుగులో ఎలాంటి విజయాలను అందుకుంటుందో చూడాలి.




# ‘సింబా’ ట్రైలర్: హత్యలు చేసే ప్రకృతి ప్రేమికులుగా జగపతిబాబు, అనసూయ!




టాలీవుడ్ సీనియర్ నటుడు జగపతి బాబు, అనసూయ భరద్వాజ్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ‘సింబా’. దీనికి ‘ది ఫారెస్ట్ మ్యాన్’ అనేది ట్యాగ్ లైన్. రెండేళ్ల క్రితం ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా ఈ మూవీ ఫస్ట్ లుక్ ను లాంఛ్ చేశారు. ఎప్పుడో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. ప్రమోషన్స్ లో భాగంగా మేకర్స్ తాజాగా ట్రైలర్ ను ఆవిష్కరించారు.“స్టేజ్ ముందున్న పెద్దవాళ్ళ దగ్గర నుంచి సెంటర్ డోర్ ఓపెన్ చేసే సెక్యూరిటీ వరకూ.. ఇక్కడున్న హంతకులందరికీ వార్మ్ డెత్” అంటూ జగపతిబాబు చెప్పే డైలాగ్ తో ప్రారంభమైన ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. పర్యావరణాన్ని రక్షించుకుంటే అది మనల్ని రక్షిస్తుంది అనే కాన్సెప్ట్ తో ‘సింబా’ సినిమా తీసినట్లు అర్థమవుతోంది. కాకపోతే దానికి మర్డర్ మిస్టరీని జోడించి, ఒక సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం జరిగినట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఎయిర్ పొల్యూషన్ వల్ల 65 శాతం మంది చనిపోతున్నారని.. దమ్ము మందు కంటే దుమ్ము వల్ల చనిపోయేవాళ్ళ శాతం పాతిక రెట్లు ఎక్కువ అని ఈ ట్రైలర్ లో వివరించారు. ఇక ఈ సినిమాలో జగపతి బాబు, అనసూయ భరద్వాజ్ ప్రకృతి ప్రేమికులుగా కనిపిస్తున్నారు. జగపతి బాబు భారతీయుడు లెవల్లో ఫైట్స్ చేయడాన్ని మనం చూడొచ్చు. అనసూయ సమాజంలో మార్పు రావాలని కోరుకునే ఒక టీచర్ గా కనిపిస్తూనే, మరోవైపు డేరింగ్ అండ్ డాషింగ్ గా కనిపించింది. చీరకట్టులో ఆమె చేసే యాక్షన్ సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. పర్యావరణానికి హాని కలిగించే వారందరినీ టార్గెట్ చేసి చంపుతున్నట్లుగా ట్రెయిలర్ లో చూపించారు. మదర్ నేచర్ ను కాపాడుతున్నానని జగపతిబాబూ అంటే.. ఇంకో మదర్ కు దుఃఖాన్ని మిగులుస్తూ కాపాడటం కరెక్ట్ కాదని అతని భార్య సుకన్య చెప్తోంది. అయితే ఆ మర్డర్స్ అన్నీ అనసూయే చేస్తున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. కానీ బయోలాజికల్ మెమరీ అంటూ ఆమె తనకు తెలియకుండానే హత్యలు చేస్తోందా? అనే సందేహాలు కలిగించారు. ఈ మర్డర్స్ వెనకున్న మిస్టరీ ఏంటి? జగపతి బాబు, అనసూయలకు లింకేంటి? అసలు ఈ హత్యలు చేస్తున్నదెవరు? అనేది తెలియాలంటే ఈ సినిమా వచ్చే వరకూ ఆగాల్సిందే. ఓవరాల్ గా ఓ బలమైన సామాజిక అంశానికి, కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి ‘సింబా’ సినిమా రూపొందించినట్లు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. ఇందులో గౌతమీ, కస్తూరీ, వశిష్ఠ సింహా, శ్రీనాథ్ మాగంటి, బిగ్ బాస్ దివి వధ్య, కబీర్ సింగ్, అనీష్ కురివిల్ల తదితరులు కీలక పాత్రలు పోషించారు. డి.కృష్ణ సౌరభ్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి కృష్ణప్రసాద్ సినిమాటోగ్రఫీ బాధ్యతలను నిర్వహించారు. తమ్మిరాజు ఎడిటింగ్ వర్క్ చేశారు.

# అన్నని అలా అడగడం నాకు నచ్చదు : అల్లు శిరీష్

తన తదుపరి చిత్రం ‘బడ్డీ’ ప్రమోషన్స్‌లో బిజీగా పాల్గొంటున్నారు నటుడు అల్లు శిరీష్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన సోదరుడు అల్లు అర్జున్ గురించి మాట్లాడారు.తన సినిమాలను ప్రమోట్ చేయమని అన్నయ్యను కోరడం ఇష్టం ఉండదన్నారు.“నా సినిమాని ప్రమోట్ చేయమని అన్నని ఎప్పుడూ అడగలేదు. ఇప్పటివరకూ నటించిన చిత్రాల్లో ‘ఒక్క క్షణం’ ఆడియో ఫంక్షన్‌కు మాత్రమే అన్న హాజరయ్యాడు. నా సినిమా గురించి ట్వీట్ చేయమని అడగడానికి ఇష్టపడను. నా ప్రాజెక్ట్ ప్రమోషన్స్ కోసం తనని సంప్రదించకూడదని పాలసీ పెట్టుకున్నా. గతంలో హిందీలో మ్యూజిక్ వీడియో చేశా. వేరే రాష్ట్రానికి వెళ్తున్నా కదా.. కాస్త ప్రమోట్ చేయమని అడుగుదాం అనుకున్నా. కానీ విరమించుకున్నా. ఎందుకంటే.. నా వెనుక ఉండి ప్రమోట్ చేస్తున్నాడనే భావన ప్రేక్షకులకు కలుగుతుందనిపించింది. అదృష్టవశాత్తు, ఆ వీడియో 100 మిలియన్ల వ్యూస్ సొంతం చేసుకుంది. అప్పుడు కంగ్రాట్స్ చేస్తూ ట్వీట్ చేశాడు. నా గత చిత్రం ‘ఊర్వశివో రాక్షసివో’ ప్రమోషన్స్‌కు కూడా పిలవలేదు. సక్సెస్‌మీట్‌కు మాత్రమే పిలిచా” అని వెల్లడించారు. 2022లో విడుదలైన ‘ఊర్వశివో రాక్షసివో’ తర్వాత శిరీష్ సినిమాల్లో నటించలేదు. ఆయన నటించిన రీసెంట్ మూవీ ‘బడ్డీ’. స్టూడియో గ్రీన్ పతాకంపై తెరకెక్కింది. గాయత్రి భరద్వాజ్, గోకుల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సామ్ ఆంటోన్ దర్శకత్వం వహించగా.. కె.ఇ.జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఆగస్టు 2న విడుదల కానుంది



# ఇంద్ర రీరిలీజ్‌కు ముహూర్తం ఖరారు




మెగాస్టార్ చిరంజీవి మూవీ కెరీర్ లో ఇంద్ర సినిమాకు ప్రత్యేక స్థానం ఉంటుంది. %దీ%. గోపాల్ దర్శకత్వం వహించిన ఇంద్ర (2002) సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్.ఓ ట్రెండ్ సెట్టర్ గా నిలిచింది. టాలీవుడ్ రికార్డులను మొత్తం కొల్లగొట్టింది. ఈ సినిమా రికార్డులను ఆ తర్వాత మహేష్ బాబు పోకిరి (2006) ద్వారా అధిగమించింది. పోకిరి అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రంగా అవతరించింది.ఇంద్ర సినిమా కంప్లీట్ మీల్స్ అనే చెప్పొచ్చు. కామెడీ, రొమాన్స్, యాక్షన్, డ్రామా, సంగీతం అన్నీ అద్భుతంగా సెట్ అయ్యాయి. ఇంద్ర తెలుగు రాష్ట్రాల్లోని అభిమానులకు మాస్ ఫీస్ట్. మణిశర్మ పాటలు విశేష ఆదరణ పొందాయి. ప్రత్యేకించి చిరు అద్భుతమైన డ్యాన్స్ ను వెండితెర మీద చూడడానికి అప్పట్లో తెగ క్యూ కట్టారు. ఇక ఈ సినిమా రీరిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తూ ఉన్నారు. గతంలో పలు మార్లు రీరిలీజ్ చర్చ జరిగినా కూడా అది జరగలేదు.ఇక ఈ చిత్రం 22 ఆగస్ట్, 2024న గ్రాండ్ రీ-రిలీజ్ చేయడానికి సిద్ధమవుతోంది. మెగాస్టార్ చిరంజీవి 69వ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఈ క్లాసిక్ రీ రిలీజ్ కు సంబంధించిన అధికారిక ప్రకటనను నిర్మాణ స్టూడియో వైజయంతీ ఫిల్మ్స్ పంచుకుంది. ఇక ఆగస్టు 22న మరోసారి థియేటర్లు ‘దాయి దాయి దామా’ అంటూ మోత మోగిపోనున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613